Regd. No. H. NL. 18.        12 పేజీలు 75 పైసలు        2-12-1983 శుక్రవారం

SUGUNA
వ్యవసాయమునకు
తోటలకు,
యిళ్ళవసరములకు
సుగుణా
మోనోబ్లాకులు. పిస్టను పంపులు
ఉపయోగించండి.
M/s మూర్తి యింజనీరింగ్ కం.,
మహిళాదుపేటరోడ్డు, నెల్లూరు-1.
Phone: 5189 Res. 5152

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 64        సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి        సంచిక 48

దేవాలయ ఏజెన్సీస్
పొగతోట నెల్లూరు
ఫోన్: 4343
రాశి
సిమెంట్
మాత్రమే విక్రయించు సంస్థ

## తెలంగాణాలో 'తెలుగుదేశం' అంతఃకలహాలు

# ప్రతిజిల్లాలో కుమ్ములాడుమ్ములాడుమ్మ

# ప్రతిజిల్లాలో కుమ్ముదుమ్ముగుంది!

తెలంగాణాలో తెలుగుదేశంపార్టీ పరిస్థితి అసలే అంతంతమాత్రంగావుంటే ప్రస్తుతం నాయకుల మధ్య కీచులాటలు వేగం రెట్లుగా మారుతున్నది. గత జనవరి ఎన్నికలలో యావత్తు ఆంధ్రప్రాంతాన్ని ఎన్. టి. ఆర్ ప్రభంజనం పట్టికుదుపుతున్నప్పుడు తెలంగాణాలో చిరుగాలులు మాత్రమే వీచాయి. కాంగ్రెస్‌వారు చేసిన తప్పుల ప్రభావానికి చిరుగాలుల ప్రభావం కూడా తోడై తెలుగుదేశంపార్టీకి దాదాపు 47 సీట్లను సంపాదించిపెట్టింది. పార్టీ ప్రధానకార్యదర్శిగా ఉన్న ఉపేంద్ర అప్పట్లో తెలంగాణాలో పది సీట్లుకూడా రావని అంచనావేశారట. అయితే అందుకువిరుద్ధంగా తెలుగుదేశం అభ్యర్థులు చాలమంది మొదటిసారి కొద్దిపాటి మెజారిటీతో సీట్లు గెలుచుకున్నప్పుడు కాంగ్రెస్ (ఐ) సరైన అభ్యర్థులను ఎంపికచేసివుంటే తెలుగుదేశంపార్టీ సీట్లసంఖ్య మరింత తగ్గివుండేదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానించారు. తెలుగుదేశంపార్టీకి తెలంగాణాలో పునాదులు పటిష్టంగాలేవని అప్పటి ఎన్నికల ఫలితాలు పార్టీనాయకత్వానికి హెచ్చరిక చేశాయి.

అయితే పార్టీనాయకులు ఈసంగతిని గుర్తించలేదు. ఎన్నికలతర్వాత తెలంగాణాలో పార్టీని నిర్మాణంచేసే ప్రతిష్ఠను పెంచేకార్యక్రమం ఏదీ చేపట్టలేదని ఆ పార్టీ కార్యకర్తలు వాపోతున్నారు. దాని ఫలితమే హిమాయత్‌నగర్, పెద్దపల్లి ఉప ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలను ఎదుర్కోవలసివచ్చిందని అంటున్నారు. అసలు పార్టీపరంగాకూడా తెలంగాణా ప్రాంతం కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంవల్ల వారిలో అసంతృప్తి పేరుకొనిపోయినట్లు తెలుస్తున్నది. ఇక పోతే సభ్యత్వ కార్యక్రమంకూడా అంతంతమాత్రంగా కొనసాగుతున్నదని పార్టీవర్గాలవారు తెలుపుతున్నారు. రాష్ట్ర స్థాయిలో పార్టీ పెత్తనంఅంతా రామారావు, ఉపేంద్రచేతిలోవుంది. తెలంగాణానుండి ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి వరలక్ష్మిని, కార్యదర్శిగా మహిపాల్‌రెడ్డిని నియమిం

### హైదరాబాదులేఖ

చారు. వీరు నామమాత్రంగానే ఆ పదవుల్లో కొనసాగుతున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణా ప్రాంతంనుంచి

—కొనసాగింపు 12 వ పేజీలో

## మంత్రివర్గ విస్తరణ విరమణకు ఎదురుగాలులే కారణం?

మార్టూరు, పెదపల్లి, హిమాయత్‌నగర్ ఉపఎన్నికల తర్వాత మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని, కనీసం ముగ్గురు నలుగురు కొత్త మంత్రులను నియమిస్తారని పరిశీలకులు ఊహించారు. అప్పటి పరిస్థితులు, రాజకీయవాతావరణంగా ఆ విధంగానేవుంది. ఒకే 'తెలుగుదేశం' పెదపల్లిలో దాదాపు నెగ్గితేనే పతికిం జరిగింది. మార్టూరులో దాదాపు నెగ్గలేకపోయి ఎదుట పడకుండా, తెలుగుదేశం నాయకుల అంచనాలే కాదు. పరిశీలకుల ఊహాగానాలుకూడా తారుమారయ్యాయి. ఈ పరాభవానికి ప్రభుత్వ వైఫల్యాలు కారణమైనా కాకపోయినా. ఎన్ టి రామారావుగారి బంధుప్రీతిమాత్రం బలమైన కారణమంటూ 'తెలుగుదేశం' కార్యకర్తలే విమర్శించడం మొదలుపెట్టారు.

ఎన్ టి రామారావుగారు అనుకూల పవనాలు వీచినంతసేపే నాయకుడు. ఎదురుగాలులు వీచడం మొదలైతే ఆయన వినాయకుడే. పరిస్థితి అనుకూలంగావుంటే ఆ వాతావరణంలో ఏ పని చేయడానికైనా వెనుదీయడు; ఎవరెంత విమర్శించినా లెక్కచేయడు. కానీ ప్రతికూల వాతావరణం ఏర్పడిందంటే, ఆయన గాంభీర్యమంతా గాలికి పోతుంది; లోకముద్రి విశ్వరూపాన్ని అర్థాంతరంగా ఉపసంహరించి చేసేస్తాడు.

మంత్రివర్గ విస్తరణ విషయంలోనూ అదే జరిగినట్లుంది. కాలం కలిసివస్తే అల్లుళ్ల అందరిని ఎక్కించాలని ఆయన ఆరాటపడ్డారు; మంత్రి పదవి కట్టబెట్టి అల్లుడుగారి ముచ్చట తీర్చాలని మక్కువపడ్డారు. ఐతే ఉపఎన్నిక ఫలితాలు దిమ్మదిరిగేట్లు చేయడంతో, విస్తరణలేదు. గిస్తరణ లేదు అని వెనక్కు తగ్గిపోయారు. మొన్న గురువారంనాడు పత్రికలవారితో మంత్రివర్గ విస్తరణ ప్రస్తావనే లేదు పొమ్మన్నారంటే, అందుకోని అంతరార్థం ఇదే.

ఉపఎన్నికల తర్వాతకూడా వెంకటేశ్వరరావుకు ఏదోపదవి యివ్వాలనే ఆలోచన ఎన్. టి. ఆర్. కు ఉందనే మాట వినవచ్చింది. చీఫ్ విప్ లేదా కొలకత్యాని మంత్రిచేసి, మంత్రిత్వహోదా వైన చీఫ్‌విప్ పదవిని అల్లునికి కట్టబెడతారని అన్నారు. పైగా 'ఇంటిలోని పోరు' కూడా దానిగానే వుందని; ఈ ఇల్లిగోల తీర్చకపోతే అంత

—కొంపు 12 వ పేజీలో

## ఏకాత్మతాయజ్ఞం

**9-12-83** శుక్రవారం కావలిలో మ. **12** గంటలకు

నెల్లూరులో సా॥ **4** గం॥ మైక్రోవేవ్‌టవర్ ప్రక్క

అమాయార్వేషాలను అంతంచేసి ఆర్మీయతను పెంపొందించుటకు భారతమాత, గంగామాతల రథములపై బయల్దేరి 6 లక్షల గ్రామాలను దర్శిస్తూ, 52 శక్తిపీఠాలను, సమస్త పవిత్రనదులను, క్షేత్రాలను స్పృశిస్తూ 2 వేల కేంద్రాలలో ఆగి కోట్ల సంతానానికి దర్శనమిస్తూ కావలి, నెల్లూరులకు పై తేదీన తరలి వస్తున్నారు.

సర్వసంఘాల ప్రముఖులు, సమాజ సేవకర్తలు స్వాగతిస్తారు. ఏకాత్మతాచిత్రప్రదర్శన ఉంటుంది, ఐక్యతాభావాన్ని పెంపొందించేందుకు భారతీమందిర నిర్మాణం భవిష్యత్ కార్యక్రమం.

నెల్లూరుజిల్లా శాఖ        విశ్వహిందూపరిషత్
రోటరీనగర్-నెల్లూరు-3.

- చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగని 20 లక్షల ప్రజా సమూహం పాల్గొని ఢిల్లీ పట్టణాన్ని కదిలించి ఆనందింపచేసిన కార్యక్రమం ఏకాత్మతాయజ్ఞం —బి.బి సి.
- అస్పృశ్యతా నివారణ హోమం —స్వామి చిన్మయ
- విశ్వశాంతిదాయకం కంచికామకోటి పీఠాధిపతి

స్థలదాత: మోడరన్ స్టోర్స్ - నెల్లూరు

శ్రీ లీలామహల్ (ఏ.సి.) నెల్లూరులో
**1-12-83** నుండి ఉదయం ఆటకో
క్రొత్తరకపు గొప్ప కరాటే చిత్రము
"మ్యాడ్ మంకీ కుంగ్ ఫు"
ప్రదర్శింపబడును.

ఆహ్లాదకరమైన
విశ్రాంతి భవనంలో
ఆనందాన్ని కలిగించే
వంటకాలు!
నూతన యాజమాన్యంలో
అనుభవజ్ఞులైన పనివారిలతో
ప్రజల రుచులకనుగుణంగా
హోటల్ సింహపురి
రెస్టారెంట్ A/C
రైల్వేస్టేషన్‌రోడ్డు - నెల్లూరు
ఫోన్ : 4671
.... టిఫిన్లు, దిన్నర్లకు మమ్ము సంప్రదించండి
.... పార్కింగ్‌కు ఎంతో సౌకర్యం.

# నెల్లూరు బైపాస్‌రోడ్డుకు ఈ శతాబ్దం బైపాసేనా ?

టౌన్లో ట్రాఫిక్ రానురాను మరీవిచ్చలవిడిగా తయారుకావటం మనకర్మేకాదు, పోలీసు అధికారులనుకూడా వేధిస్తున్నట్లే వుంది: కలవర పెడుతున్నట్లే వుంది. మొన్న 27 తేదీ నెల్లూరు వచ్చిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ కె. గోపాలకృష్ణ ఎగాదే టౌన్లో ట్రాఫిక్ అదుపుదలను అరాచకానికూర్చి మనస్సునొచ్చుకున్నట్లే మాట్లాడారు. ట్రాఫిక్‌ను అదుపుచేయడం అసాధ్యమైపోతుందని అంటూ ఆయన, నెల్లూరికి బైపాస్‌రోడ్డు ఏర్పడితేనే ఈ సమస్య తీరదని అన్నారు. త్వరలో 44 మంది కానిస్టేబుల్స్‌తో ఒక ట్రాఫిక్ కంట్రోల్ స్టేషను టౌనులో నెలకొల్ప బోతున్నామనికూడా ఆయన చెప్పారు.

అదేజరిగితే టౌనులో ట్రాఫిక్ బెడద కొంతవరకు తగ్గవచ్చు. ఐతే ఇవ్వనున్న కానిస్టేబుళ్ళు ఏమాత్రం అదుపుచేయగల్గుతున్నారు. అంటే, అందుకు పౌరుల్లో

ఇదీ సింహపురి

కూడా 'ట్రాఫిక్ సెన్స్' పెరగాలని ఆయన అంటారు. అదినిజమే. కానీ, మాఅనునే వుంటే మంగల్ని పిల్చుకొచ్చేవాడుగదా అన్నట్టు, అదేఉంటే ఈ పేచువంతా ఎందుకు? పౌరుల్లో ట్రాఫిక్ సెన్స్‌అన్నది ఉద్భవదీకంగా రమ్మంటే వచ్చేదికాదు పోలీసును కాస్త కఠగ్గా వుండమనండి: నాలుగుకేసులు పట్టుకొని కాస్త వడలనం గల్గించమనండి. అప్పుడు ట్రాఫిక్‌సెన్స్ ఎందుకురాదు? చెయ్యిచూపుతున్నా లెక్కచేయకుండా వాహనాలను దబాయించుకపోతుంటే పోలీసులు చూచీచూడనట్టుండడంవల్ల ట్రాఫిక్ అదుపు మరీ ఎరి తెగించి పోతూంది. పోలీసువారు ఉచితంగా వుంటే ట్రాఫిక్ సక్రమంగానే వుంటుంది. ట్రాఫిక్‌సెన్స్ అనేది పుట్టకతో రాదు; అవసరంకొద్దీ వస్తుంది.

ఒక్కవిషయం గమనించండి-టౌన్లో

—కొరవ 10 వ పేజీలో

## తెగుళ్ల పురుగుల బారినుంచి కాపాడుకొంటే మంచిలాభం! జొన్న

ఆర్. పద్మనాభం
వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్

నెల్లూరుజిల్లాలో సుమారు 58వేల హెక్టేర్లలో (లక్ష 30వేల ఎకరాలు) దళీవంటగా ఇర్గావారం క్రింద జొన్న సాగు చేస్తున్నారు. సి ఎస్ హెచ్ 5,6, ఎస్ పి వి 86, సి ఎస్ వి 6 అనే రకాలను వేస్తున్నారు. ఈ రకాలను అక్టోబరు మూడు, నాలుగు వారాలలో విత్తడం మంచిదే: కాని అంతకంటే ఇరవై రోజులు ముందుగా విత్తితే, కొన్ని పురుగులవల్ల కలిగేనష్టాలను నివారించుకొనడమే కాక, అధికదిగుబడినికూడా పొందే అవకాశం ఉంది.

మొవ్వతొలిచే ఈగ :

వీటి పిల్ల పురుగులు తెలుపు, పసుపు రంగుల్లో ఉంటాయి. ఇవి మొవ్వలోకి దొచ్చుకొనిపోయి, పెరుగుతున్న మొవ్వను చంపుతాయి. పీటిదాకిడి, పైరు నాటిన నెలదాకా ఉంటుంది.

దీని నివారణకు. (i) కార్బోప్యూగన్ 50 శాతం మందుతో విత్తనం శుద్ధిచేసి విత్తాలి. అట్లాచేస్తే నెలదాకా ఈ పురుగు దాకిడిని తగ్గించవచ్చు.

ii కార్బోప్యూరాన్ 3 శాతం గుళికలను 2-3 పెరుగుతున్న మొవ్వులో 10, 15, 20 రోజుల వ్యవధిలో వేయాలి. ఎకరానికి 8-10 కిలోలు సరిపోతాయి.

కాండం తొలిచే పురుగు :

ఇది పంటమీద అన్ని దశల్లోనూ కనబడుతుంది. గొంగళిపురుగులు కాండంలోకి తొలుచుకొనిపోయి, మొవ్వను కొరికివేస్తాయి; అందువల్ల మొవ్వ చనిపోతుంది పెద్ద మొక్కలలో కొన్ని గింజలు మాత్రం ఏర్పడ్డాయి.

నివారణ : (1) ఎండోసల్ఫాన్ 35 శాతం రెండు మి.లీ. నీటిలో కలిపిగాని లేక 50 శాతం నీటిలో కరిగే పొడి మందును మూడు గ్రాములు ఒక లీటరు నీటిలో కరిగించి పిచికారి చేయాలి. ఎకరానికి పైదామాషాలో 600మి.లీ. ఎండోసల్ఫాన్‌గాని, 750 గ్రాముల పొడిమందు కార్బరిల్ సరిపోతుంది.

మసికంకి :

వీటి పురుగులు బూడిద రంగుగాని ఎరుపుగా ఉంటాయి. ఇవి పంట కంకి దశలో ఉన్నప్పుడు గింజలలోని పాలను పీల్చి మాదినట్లుచేస్తాయి.

నివారణ : మలాథియాన్ 50 శాతం 3 మి.లీ.ను ఒక లీటరు నీటిలోగాని, ఎండాలాక్స్ 25శాతం మందు 2 మి.లీ.ను ఒక లీటరు నీటిలోగాని కలిపి, 600 మి.లీ. మందును ఎకరానికి వాడాలి.

పేను :

ఇవి పచ్చగా ఉంటాయి. పెరుగుతున్న పైరులో కంకిదశదాకా వస్తుంటాయి. ఇవి మొక్కలలో, ఆకు అడుగు భాగంలో గుంపులు గుంపులుగాచేరి ఆకులలోని రసాన్ని పీల్చేస్తాయి; ఆకులు పూర్తిగా ఎండిపోయి, దిగుబడి తగ్గిపోతుంది.

నివారణ : రోగార్ 3 శాతంగాని, మెటాసిస్టాక్స్ గాని, రెండు మి.లీ. మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి రోగార్ 800 మి.లీ గాని, లేక మెటాసిస్టాక్స్ అయితే 30 మి.లీ ఎకరానికి సరిపోతుంది.

లక్కతెగులు :

ఇది ఎర్రగా వుంటుంది; నాలుగు ఆకులకు వస్తుంటాయి. ఆకుఅడుగుభాగంలో గుంపులుగాచేరి రసాన్ని పీల్చేస్తాయి: అందువల్ల ఆకులు ఎర్రబారి వాడిపోతాయి. ఇవి బాగా ఎదిగిన పంటపైన కనిపిస్తాయి.

నివారణ; నీటిలో కరిగే గంధకం ఒక లీటరు నీటికి మూడుగ్రాముల చొప్పున, 800 గ్రాముల కరిగే నీటిలో కరిగించి, మొక్కలు పూర్తిగా తడిసేట్లు పిచికారి చేయాలి.


విడతలు :

ఇవి ఆకులను కత్తిరించి తినేయడం వల్ల దిగుబడి తగ్గిపోతుంది. కాబట్టి సెవిన్ 50 శాతం పొడి లీటరు నీటికి

—కొరవ 11 పేజీలో

National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాడ్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.




National నిప్పో స్పెషల్
ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

OB-2470

## ఉన్నమాట

(5 పేజీ తరువాయి)

[illegible]

### ఎన్. సి. ఆవేదన

[illegible]

### హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ తరువాయి)

[illegible]

### మంత్రివర్గ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

[illegible]

### జమీన్ రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | 40-00 |
| ఆరునెలలకు „ | 20-00 |


# HERO MAJESTIC-50

BOOK ALONG WITH YOUR COLLEGUES, GET A FANTASTIC REBATE

Rs. 350 Less

On each Vehicle, if Ten or more Vehicles booked at a time

Any institution, can avail this Mouth watering offer.

| ACTUAL RATE | REBATE RATE |
|---|---|
| Rs. 3860/- | Rs. 3510/- |

You will get no other MOPED at this price.

CONTACT :

SURESH AUTOMOBILES

( Authorised dealers )

17/464, Opp. VRC Grounds, Trunk Road, Nellore-1. Phone : 4733

HERO'S GRAND OFFER

